ప్రజాశక్తి
బుధవారం 18 సెప్టెంబర్ 2024 5 అనంతపురం





సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

రైతులందరికీ డ్రిప్, స్ప్రింక్లర్లు

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అర్హులైన రైతులందరికీ డ్రిప్, స్ప్రింక్లర్లను పంపిణీ చేసే దేశంలోనే జిల్లాను మొదటి స్థానంలో నిలిపేలా సంబంధిత అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ ఆదేశించారు. మంగళవారం నాడు అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏపీఎంఐపీ పథకంపై సమీక్ష సమావేశాన్ని రాష్ట్ర స్థాయి డ్రిప్ కంపెనీ ప్రతినిధులు, జిల్లా వ్యవసాయ, మైక్రో ఇరిగేషన్, ఉద్యానవన, పట్టు పరిశ్రమ తదితరులతో కలిసి నిర్వహించారు. 2024వ సంవత్సరానికి సంబంధించి ఉద్యాన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు అనంతపురం జిల్లాకు 37,500 హెక్టార్ల విస్తీర్ణంకు డ్రిప్, స్ప్రింక్లర్లను రాయితీపై రైతులకు అందించడానికి నిర్దేశాలను జారిచేశారు. విశిష్ట ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం కింద ఏపీఎంఐపీకి చెందిన వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఇచ్చిన నిర్దేశాల మేరకు 7200 హెక్టార్లకు గడువు లోపు డ్రిప్, స్ప్రింక్లర్లను పంపిణీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి రఘునాథ్ రెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి నరసింహ రావు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఫిరోజ్ ఖాన్‌తో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి డ్రిప్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అర్హులకు పిఎం విశ్వకర్మ పథకంతో లబ్ధి

పిఎం విశ్వకర్మ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. అనంతపురం రాణినగర్‌లో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం కళ్యాణ మండపంలో విశ్వకర్మ జయంతి వేడుకలను వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిఎం విశ్వకర్మ పథకం కింద జిల్లాలో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. ఈ పథకం కింద 18 రకాలైన చేతి వృత్తుల వారిని గుర్తించి వారికి ఆర్థిక సాయం అందించనున్నట్లు చెప్పారు. ఈ పథకం కింద ఎంపికై ప్రాథమిక శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు మొదటి విడతలో రుణ సౌకర్యం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ డిడి కుష్బు కొఠారి, అనంతపురం అర్బన్ తహశీల్దార్ హరిబాబు, విశ్వకులాల పెద్దలు, విశ్వకుల ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఫలించిన పోరాటం

- అధికారులతో తాగునీటి సరఫరా కార్మికుల చర్చలు సఫలం
- బకాయి వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ చెల్లించేలా కలెక్టర్ హామీ
- కలెక్టర్ హామీతో నిరవధిక సమ్మె విరమణ
- 13 రోజులుగా సిఐటియు ఆధ్వర్యంలో కొనసాగిన సమ్మె

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

తాగునీటి సరఫరా కార్మికుల పోరాటం ఫలించింది. పెండింగ్ వేతనాలు, పిఎఫ్, ఇఎస్ఐ ఇతర సమస్యలపై సిఐటియు ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా కార్మికులు గత 13 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెపై అధికారులు స్పందించారు. మంగళవారం ఉదయం కలెక్టర్, శ్రీ సత్యసాయి బోర్డు కమిటీ ఛైర్మన్ డా॥వి.వినోద్ కుమార్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు, శ్రీ సత్యసాయి, శ్రీరామ్ రెడ్డి కార్మికుల యూనియన్ నాయకులతో కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈతో కలిసి చర్చలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబులు కార్మికుల సమస్యలను కలెక్టర్‌కు వివరించారు. 13 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. స్పందించిన కలెక్టర్ బకాయి వేతనాలను రెండు, మూడు విడతలుగా చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు. సత్యసాయి తాగునీటి పథకం కార్మికులకు సోమవారం నుంచి వేతనాల చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. శ్రీరామ్‌రెడ్డి తాగునీటి కార్మికులకు మంగళవారం రాత్రికి వారి ఖాతాల్లో వేతనాలు జమవుతాయని తెలిపారు. పిఎఫ్ చెల్లింపులు తప్పకుండా జరిపేలా కాంట్రాక్టర్లను ఆదేశిస్తామని చెప్పారు. ఇఎస్ఐ చెల్లింపులనూ చేపడతామని హామీ ఇచ్చారు. క్వాలిటీ కంట్రోల్, క్వాలిటీ అసెస్మెంట్ నిర్ణయం ప్రభుత్వ స్థాయిలో ఉందని, ఆ సమస్యను కూడా కార్మికులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. సత్యసాయి బోర్డు కమిటీ సమావేశం రెండు నెలలకు ఒకసారి జరుగుతున్న నేపథ్యంలో ఆ సమావేశంలో కార్మిక సంఘాలుగా వచ్చి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిశీలించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. చర్చల సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు మాట్లాడుతూ తాగునీటి కార్మికులందరూ ఒకే పని చేస్తున్నా వేతనాల్లో వ్యత్యాసం ఉందన్నారు. అలా కాకుండా సమాన పనికి సమాన వేతనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొందరు కార్మికులకు వేతనాలు చాలా రోజులుగా పెండింగ్ పెట్టారని, వారందరికీ పూర్తి స్థాయిలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.



కలెక్టర్‌తో చర్చలు నిర్వహిస్తున్న సిఐటియు, తాగునీటి సరఫరా నాయకులు



విజయోత్సవ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు

నిరవధిక సమ్మె విరమణ.. విజయోత్సవ ర్యాలీ

సమస్యల పరిష్కారంపై చర్చల సందర్భంగా అధికారులు హామీ ఇవ్వడంతో 13 రోజులుగా జరుపుతున్న నిరవధిక సమ్మెను నిలిపేస్తున్నట్లు సిఐటియు, తాగునీటి సరఫరా కార్మికులు తెలియజేశారు. మంగళవారం సాయంత్రం నుంచే విధుల్లోకి వెళ్లి మోటార్లను ఆన్ చేశారు. సమస్యల పరిష్కారంపై స్పందించి పరిష్కరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. చర్చలు ఫలించడంతో కార్మికులు నగరంలో విజయోత్సవ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి, నగర కార్యదర్శి వై.వెంకట నారాయణ, రూరల్ నాయకులు మన్నీల రామాంజి, శ్రీ సత్యసాయి కార్మికుల యూనియన్ గౌరవ సలహాదారులు తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, అధ్యక్షులు మల్లాకాలువ ఈశ్వరయ్య, కోశాధికారి శ్రీరాములు, నాయకులు మధుసూదన, ఆచారి, ప్రసాద్, లక్ష్మిరెడ్డి, శ్రీరామ్ రెడ్డి కార్మికుల యూనియన్ అధ్యక్షులు ఎర్రిస్వామి, కోశాధికారి వన్నూరు స్వామి, నాయకులు నరేష్, రమేష్, హిందూపురం సోమశేఖర, రాము, అశోక్ పాల్గొన్నారు.

ఎసిబి వలలో కూడేరు ఎంఇఓ



ఎసిబి అధికారులకు పట్టుబడ్డ ఎంఇఓ చంద్రశేఖర్

ప్రజాశక్తి-అనంతపురం

ప్రయివేటు పాఠశాలకు సంబంధించిన అనుమతుల కోసం లంచం తీసుకుంటూ ఉండగా ఎంఇఓను ఎసిబి అధికారులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... అనంతపురం జిల్లా కూడేరు ఎంఈవోగా చంద్రశేఖర్ పని చేస్తున్నారు. పాఠశాలకు సంబంధించి ఓ అనుమతి కోసం కూడేరు మండలం గొటుకూరు వద్దగల వెరీడైన్ఎకాల్ ఇంటర్నేషనల్ స్కూల్ నుంచి రూ.2లక్షల రూపాయలు డిమాండ్ చేశారు. దీంతో ఆ ప్రయివేటు పాఠశాల యాజమాన్యం ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. స్పందించిన ఏసీబీ అధికారులు మంగళవారం సాయంత్రం పాఠశాలకు చెందిన సాగర్ అనే వ్యక్తికి రూ.2 లక్షల నగదు ఇచ్చి పంపారు. అనంతపురంలోని బళ్లారి బైపాస్ రోడ్‌లో రూ.2 లక్షల లంచం తీసుకుంటూ ఉండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. ఎంఇఓను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు ఎసిబిసి అధికారులు తెలియజేశారు.



సాధన చేస్తున్న క్రీడాకారులు


క్రికెటర్ల ముమ్మర సాధన

ఆర్డీటీ మైదానంలో చెమటోడ్చిన క్రీడాకారులు

ప్రజాశక్తి-అనంతపురం

దులీప్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో మెరుగైన ఫలితం సాధించేందుకు పట్టుదలతో ఇండియా ఏ, బీ, సీ, డీ టీమ్ క్రీడాకారులు మంగళవారం స్థానిక ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్‌లో కసరత్తు చేశారు. ఇప్పటికే రెండు రౌండ్ల మ్యాచ్‌లు పూర్తి కాగా ఆఖరి రౌండ్ మ్యాచ్ ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగానే తిలక్ వర్మ, శివందుబే, తనూష్ కోటియన్, రింకూ సింగ్, రాహుల్ చాహర్‌తో పాటు పలువురు క్రీడాకారులు మైదానంలో తీవ్ర కసరత్తులు చేసిన తర్వాత.. నెట్స్‌లో బ్యాటింగ్, బౌలింగ్ సాధన చేశారు. క్రీడాకారులు అందరూ మైదానంలో ముమ్మర సాధన చేస్తూ కన్పించారు.

పోలీస్ శాఖలో ఖాళీలు భర్తీ చేయాలని వినతి



డిజిపికి బొకే అందజేస్తున్న కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం : అనంతపురం జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కోరారు. ఈమేరకు మంగళవారం సాయంత్రం మంగళగిరిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో డిజిపి ద్వారకా తిరుమలరావును కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సిబ్బంది కొరత వల్ల ఉన్న పోలీసులు విపరీతమైన పనిభారాన్ని భరించాల్సి వస్తోందన్నారు. ముఖ్యంగా కర్ణాటక సరిహద్దులో ఉన్న రాయదుర్గం నియోజకవర్గంలోని ఐదు పోలీస్‌స్టేషన్లలో కానిస్టేబుళ్ల కొరత అధికంగా ఉందన్నారు. ఫలితంగా సరిహద్దు నిఘాతోపాటు ఇతర పోలీసు కార్యక్రమాలకు ఇబ్బందిగా మారిందన్నారు. పోలీసు సిబ్బంది కొరతను తీర్చడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ-పంట నమోదు పరిశీలన

అనంతపురం : అనంతపురం అర్బన్ మండలంలోని ఎ.నారాయణపురం గ్రామంలో చేపట్టిన ఈ-పంట నమోదును అనంతపురం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.రవి మంగళవారం పరిశీలించారు. ముందుగా ఏ.నారాయణపురం రైతు సేవాకేంద్రం పరిధిలో సాగు చేసిన వేరుశనగ కంది పంటలను పరిశీలించి పంటను లద్దె పురుగు ఆశించినట్లు గుర్తించారు. ఇందుకు లద్దె పురుగు నివారణ కోసం 50 శాతం ఇసి 1.25 మిల్లీలీటర్లు, ప్రొఫినోఫాస్ 2 మిల్లీలీటర్లు, ఆస్పెట్ ఒక గ్రామ్ ఒక లీటర్ నీటిలో కలిపి ఉదయం, సాయంత్రం వేళల్లో పిచికారి చేసుకోవాలని సూచించారు. అనంతరం ఈ-పంట నమోదును పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మండల వ్యవసాయ అధికారిణి జె.శశికళ, వ్యవసాయ విస్తరణ అధికారి

2023 ఖరీఫ్, రబీ బీమా ప్రకటించాలి

ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో వినతులు



సచివాలయ అధికారిణికి వినతిపత్రం సమర్పిస్తున్న ఎపి రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

2023 ఖరీఫ్ రబీ సీజన్లకు సంబంధించిన బీమాను ప్రకటించాలని ఎపి రైతుసంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి, ఆలూరు, చిన్నపొలమడ, ఇగుడూరు సచివాలయాల్లో అధికారులకు ఎపి రైతుసంఘం నాయకులు, రైతులు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం మండల కార్యదర్శి రాజారామిరెడ్డి మాట్లాడుతూ 2023 ఖరీఫ్, రబీలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. సకాలంలో వర్షాలు రాక అతివృష్టి, అనావృష్టితో సాగుచేసిన పంటలు పూర్తిగా నష్టపోయాయన్నారు. మిరప పంటకు సైతం చివర్లో నీరు అందక తీవ్రంగా నష్టపోయారన్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో రైతులు అప్పులపాలయ్యారన్నారు. అప్పటి ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించినా సహాయక చర్యలు చేపట్టలేదన్నారు. కావున ప్రభుత్వం స్పందించి 2023 ఖరీఫ్, రబీ బీమా ప్రకటించి రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు అన్నదాత సుఖీభవ రూ.20వేలు పెట్టుబడి సాయం అందజేయాలన్నారు. రైతులకు ఉరితాళ్లలా మారిన వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆయా కార్యక్రమాల్లో రైతుసంఘం నాయకులు ఎర్రగుంటపల్లి సూర్యనారాయణరెడ్డి, ఇగుడూరు అనిల్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఉరవకొండ విద్యార్థులు



జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఉరవకొండ : ఈనెల 26 నుంచి 30వతేదీ వరకూ జార్ఖండ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి ఖోఖో క్రీడా పోటీలకు వజ్రకరూరు మండలం చిన్నహోతురు గ్రామానికి చెందిన పి.జ్యోతిరామ్, ఉరవకొండకి చెందిన కే.స్వప్న ఎంపికైనట్లు పిఇటి మారుతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15న ప్రకాశం జిల్లా పంగులూరులో ఆంధ్ర ఖోఖో అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎంపికలో 170 మంది బాల బాలికలు పాల్గొనగా జ్యోతిరామ్,కె.స్వప్న ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను ఆంధ్ర ఖోఖో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లారెడ్డి, సంఘం ప్రతినిధులు భీమిరెడ్డి, కేశన్న, నిరంజన్ అభినందించారు.

పౌరసరఫరాల గోడౌన్ తనిఖీ

తాడిపత్రి రూరల్ : పట్టణంలోని పౌరసరఫరాల గోదామును జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ మంగళవారం ఆకస్మింగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా గోదాము స్టాకు వివరాలు, రిజిస్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రిజిస్టర్‌లో నమోదైన స్టాకు పరిమాణం, గోదాములో నిల్వ ఉన్న స్టాకు పరిమాణం ఒకేవిధంగా ఉండాలన్నారు. అలాగే గోదాములో సీసీ కెమెరాలు నిత్యం పని చేయాలన్నారు. గోదాము ఎలాంటి సరుకూ వృథాగా ఉండకూడదన్నారు. గోదాము పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రమేష్‌రెడ్డి, తహశీల్దార్ బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

జెఎన్‌టియులో ప్రాంగణ నియామకాలు

అనంతపురం : స్థానిక జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో రెండురోజులపాటు ప్రాంగణ నియామకాలు నిర్వహించనున్నట్లు జెఎన్‌టియు ఇన్‌ఛార్జి ఉపకులపతి హెచ్.సుదర్శన్‌రావు తెలిపారు. మంగళవారం స్థానిక జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో ఇసిఇ, ఇఇఇ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మోసిప్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్ ప్రతినిధులు ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఇందులోఉ భాగంగా రాత పరీక్ష ద్వారా ఉత్తీర్ణులైన విద్యార్థులకు ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఇన్‌ఛార్జి విసితోపాటు జెఎన్‌టియు సిబ్బంది అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి ఎన్.దేవన్న, ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డి, ప్లేస్‌మెంట్ డైరెక్టర్ విశాలిని, తదితరులు పాల్గొన్నారు.

మాటలు గొప్ప.. చేతలు 'చెత్త'

- పట్టణాలు, గ్రామాల్లో పేరుకున్న అపరిశుభ్రత
- నిలిచిన ఇంటింటి చెత్త సేకరణ
- స్వచ్ఛత హి కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో చేస్తేనే ప్రయోజనం..!


ఇటీవల కాలంలో 'స్వచ్ఛత హి సేవ' కార్యక్రమం పేరు జోరుగా విన్పిస్తోంది. మన ఇల్లు, మన ఊరు, మన కార్యాలయం అన్నింటినీ శుభ్రంగా ఉంచుకోవాలన్నది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమం ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనసాగనుంది. కార్యక్రమం ఆశయం బాగానే ఉన్నా ఆచరణపై సందేహాలు ఉన్నాయి. ఎందుకంటే ఇప్పటికే చాలా ప్రాంతాల్లో నివాసాల మధ్య అపరిశుభ్రత తాండవిస్తోంది. పొంగిపొర్లుతున్న మురుగు కాలువలు, నివాసాల మధ్య చెత్త దిబ్బలు దర్శనమిస్తున్నాయి. అపరిశుభ్రతపై ప్రజాశక్తి గుత్తి మున్సిపాల్టీలో పరిశీలన చేయగా చాలా ప్రాంతాల్లో చెత్త దిబ్బలు దర్శనమించాయి. మిగిలిన మున్సిపాల్టీల్లో సైతం ఇదే పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది.



పట్టణంలోని ఎక్సైజ్ పోలీసు స్టేషన్ వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారం

ప్రజాశక్తి-గుత్తి

గుత్తి మున్సిపాల్టీలో చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ పేరుకు పోయి దిబ్బలుగా మారింది. గుత్తి- చెట్నేపల్లి మేజర్ పంచాయతీలు కలిపి 2011 సెప్టెంబర్ 11వ తేదీన గుత్తి మున్సిపాలిటీగా ఏర్పాటయ్యింది. మున్సిపాలిటీలో 25 వార్డులు ఉండగా దాదాపు 50 వేల మంది జనాభా ఉంది. విస్తీర్ణం 35.08 చదరపు కిలోమీటర్లు ఉంది. సుమారు 13,500 నివాస గహాలు ఉన్నాయి. పురపాలక సంఘం ప్రారంభంలో అధికారులు 50 చెత్త తరలింపు బండ్లను అధికారులు కొనుగోలు చేశారు. అవి కొన్నాళ్లకే మూలనపడ్డాయి. మొదటి పాలకవర్గం ఏర్పాటు అనంతరం నూతనంగా 4 ట్రాక్టర్లు, 3 కంపాట్లు, నాలుగు ఆటోలు, జెసిబిని అప్పటి అధికారులు కొనుగోలు చేసారు. ఆటోల ద్వారా మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమం చేపట్టారు. మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో 45 డంపర్ బిన్స్ ఏర్పాటు చేశామని అధికారులు చెబుతున్నా అవి నామమాత్రంగానే కనిపిస్తున్నాయి. కొంత కాలంగా మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారయ్యింది. ఒక కంపార్ట్, ఒక ఆటో మూలన పడ్డాయి. మున్సిపాలిటీ విస్తీర్ణం 35.08 చదరపు కిలోమీటర్లు ఉండగా విస్తీర్ణం తగ్గట్టు పారిశుధ్య కార్మికులు లేరు. దాదాపు 150 మంది కార్మికులు పనులు చేయాల్సి ఉండగా కేవలం 80 మంది కార్మికులను నియమించి వారితోనే పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు. ఆ కార్మికులే పట్టణ పరిసరాలు, రహదారులు, వీధులను శుభ్రం చేస్తున్నారు. ట్రాక్టర్లు, ఆటోల్లో చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నారు. మురికి కాలువలను శుభ్రం చేస్తున్నారు. గత కొన్ని నెలలుగా ఇంటింటి చెత్త సేకరణ నిలిచిపోయింది. ఆటోలు మరమ్మతులకు గురికావడంతో చెత్తసేకరణ కార్యక్రమం నిలిపి వేసినట్లు అధికారులు తెలిపారు.



మూలనపడ్డ చెత్త తరలింపు వాహనాలు

పట్టణంలోని మార్కెట్, తాడిపత్రి రోడ్డు, బీసీ కాలనీ, చెర్లోపల్లి కాలనీ, కోటప్రాంతం, గౌతమీపురి కాలనీ, దాసరి కాలనీ, రాయల్ థియేటర్ ఏరియా, ఎస్-ఎస్.పల్లి , రైల్వే స్టేషన్ సమీపంతో పాటు పలు ప్రాంతాల్లో చెత్త చెదారం పేరుకుపోయి దిబ్బలు దర్శనమిస్తోంది. ఆ చెత్తను పందులు కుక్కలు కొల్లు వాటి ఆహారం కోసం చెల్లచేదారం చేయడంతో రహదారులు, కాలువల్లో చెత్త పడుతోంది. తద్వారా మురుగు నీరు రహదారులపై ప్రవహిస్తోంది. చెత్త పేరుకుపోవడంతో దుర్వాసనా వెదజల్లుతోంది. పట్టణంలోని కోట ప్రాంతం నుంచి సిఎస్ఐ చర్చ వరకు ఉన్న ప్రధాన కాలువ, మైన్ బజార్ నుంచి గాంధీ నగర్ మీదుగా చెరువులోకి పోయే మురికి కాలువ చెత్త చెదారంతో నిండిపోతోంది. ఆ కాలువలు చెత్తతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. రహదారులపై చెత్త పడడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ పరిస్థితులపై మున్సిపల్ అధికారులు స్పందించి స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో అయినా పూర్తి స్థాయిలో పారిశుధ్య నిర్వహణ చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

పది రోజుల్లో శుభ్రం చేస్తాం


నేను ఇటీవల గుత్తి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టాను. ఉన్నతాధికారుల ఆదేశాలతో విజయవాడలో వరద ప్రాంతాల్లో పది రోజులపాటు అక్కడే ఉండి పారిశుధ్య పనులు పర్యవేక్షించాం. గుత్తి మున్సిపాలిటీలో నెలకొన్న పారిశుధ్య సమస్యలను పది రోజుల్లో పరిష్కరిస్తాం.

బి.జబ్బర్ మియా, మున్సిపల్ కమిషనర్,

బిసి భవన్ ఏర్పాటు చేయాలి

అనంతపురం : అత్యధిక సంఖ్యలో జనాభా ఉన్న బీసీల కోసం మూడెకరాల్లో భవన్ నిర్మించాలని ఎపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్రగౌడ్ కోరారు. ఈమేరకు మంగళవారం అనంతపురంలో కలెక్టర్ కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో సుమారు 50శాతంపైగా ఉన్న 139 కులాల వెనుకబడిన తరగతులకు అనంతపురంలో భవన్ లేకపోవడం బాధాకరమన్నారు. కనీసం కూటమి ప్రభుత్వం అయినా మూడెకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి బీసీ భవన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

150 అరటి చెట్ల నరికివేత



నరికిన అరటితోటను పరిశీలిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలోని కుమ్మనమల గ్రామానికి చెందిన బడుగు ఓబుళ కొండయ్య, తమ్ముడు శ్రీనివాసులుకు చెందిన దాదాపు 150 అరటి చెట్లను గుర్తు తెలియని దుండగులు నరికివేశారు. వివరాల్లోకి వెళ్తే.. కుమ్మనమలకు చెందిన అన్నదమ్ములు ఓబుళ కొండయ్య, శ్రీనివాసులు అరటి తోటను సాగు చేశారు. ఈనేపథ్యంలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఓబుళ కొండయ్యవి వంద, శ్రీనివాసులువి 50 అరటి చెట్లు నరికారు. మంగళవారం ఉదయం తోటకు వెళ్లిన రైతులు గమనించి లబోదిబోమన్నారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ హేమాద్రి సిబ్బందితో తోటకు చేరుకుని పరిశీలించారు. అనంతరం క్లూస్, డాగ్ స్క్వాడ్‌ను పిలిపించారు. అనంతరం రైతుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు ఎస్ఐ తెలిపారు.

జిల్లా అంతటా 'స్వచ్ఛత హి సేవ'

కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

జిల్లా అంతటా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలను ఉద్యమంలా నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ – 2024లో భాగంగా అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు భాగస్వామ్యంతో మంగళవారం నాడు నగరంలోని టవర్ క్లాక్ వద్ద మానవహారం నిర్వహించారు. అనంతరం టవర్ క్లాక్ నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమం జిల్లాలో జరుగుతుందన్నారు. జిల్లా, పట్టణం, మండలం, గ్రామం, వీధి, ఇల్లు ఇలా అన్నింటా స్వచ్ఛంగా ఉంచాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం అందరి చేత స్వచ్ఛత ప్రతిజ్ఞను కలెక్టర్ చేయించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, ఆర్డీవో వసంతబాబు, మున్సిపల్ కమిషనర్ పివిఎస్ఎన్.మూర్తి, అదనపు కమిషనర్ శ్రీహరి, డిఎస్‌డిఒ షఫీ, డిఐపిఆర్ఒ గురుస్వామి శెట్టి, తహాశీల్దార్ హరికుమార్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తి పాల్గొన్నారు.

యాడికి : మండల కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ మన ఊరు.. మన వీధిని మనమే శుభ్రం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ పారిశుధ్య కార్మికులను జాయింట్ కలెక్టర్ ఘనంగా సన్మానించారు. కాగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల నుంచి బస్టాండ్ వరకూ ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడ్డారు. తర్వాత ప్రతిజ్ఞ చేశారు.

రాయదుర్గం : పట్టణంలో నిర్వమించిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని రాయదుర్గం పురపాలక సంఘం అధ్యక్షులు పొరాళు శిల్ప ప్రారంభించారు. ఇందులో భాగంగా పట్టణంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. తర్వాత విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తొలిరోజు పట్టణంలోని ఓబుళాచారి రోడ్డు 3వ ఎన్నికల వార్డు కొల్లాపురం గుడి వద్ద వీధిని శుభ్రం చేవారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, వలిబాషా, వార్డు సభ్యులు ప్రశాంతి, జ్యోతి, శ్రీనివాసరెడ్డి, గోవిందరాజులు, ఫక్రుద్దీన్, వన్నూరుస్వామి, గోవింద, శారద, కో ఆప్షన్ సభ్యులు నజీర్, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మహబూబ్‌బాషా, నల్లపూల వెంకటేశులు, మాజీ వార్డు సభ్యులు పురుషోత్తం, టిడిపి పట్టణ అధ్యక్షుడు నాగరాజు, మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ రవీంద్ర, పారిశుధ్య సిబ్బంది, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

పామిడి : మండల కేంద్రంలో మంగళవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రం నిర్వహించారు. ఇందులో భాగంగా ర్యాలీగా వెళ్లి స్థానిక ఎద్దులపల్లి రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి శశికళ, పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్, టిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్‌కుమార్, మెప్మా అధికారి చంద్రశేఖర్, టిడిపి నాయకులు బొల్లు శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌చౌదరి, గౌస్, జింకల సంజీవకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఇన్‌ఛార్జి ఎంపిడిఒ శివశంకర్ ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛతా హి సేవా 2024 కార్యక్రమాన్ని తూతూమంత్రంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా ర్యాలీ నిర్వహించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, పంచాయతీ కార్మికులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాల్ : మండలంలోని మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా మూడు రోడ్ల కూడళ్లలో విద్యార్థులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి దాస్, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్, తహాశీల్దార్ మునివేలు, ఐకెపి పిఒ సురేఖ, ఎస్ఐ నబిరసూల్, సర్పంచి వనమ్మ, గ్రామపెద్దలు అనిల్, పయ్యావుల, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : ఎంపిడిఒ యోగానందరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల, పలు పాఠశాలు, తదితర ప్రాంతాల్లో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శేషారెడ్డి, ఎంఇఒ శ్రీదేవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఓబుల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సరోజ, విఆర్ఒ వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం : అర్బన్ మండలం పరిధిలోని రుద్రంపేట పంచాయతీలో కార్యదర్శి మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన స్వచ్ఛతా హీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సుగాలి పద్మావతి, ఎంపిటిసి మహబూబ్‌బి, స్పెషల్ ఆఫీసర్ మునిరెడ్డి, ఎంఎస్ఎస్ సాదిక్‌వలి, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

నార్పల : ఎంపిడిఒ దివాకర్, ఇఒఆర్‌డి శైలజారాణి, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉపసర్పంచి గవ్వల శ్రీరాములు ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నార్పలలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు చరణ్, శ్రీనివాసులు, పరశురాం, జనసేన నాయకులు గంజిగుంట రామకృష్ణ, తుపాకుల విజయభాస్కర్, వార్డు సభ్యులు నాగభూషణ, ఉపాధ్యాయులు చెన్నకేశవ, దావూద్, లింగన్న, హరనాథ్, రాజేశ్వరి, పంచాయతీ కార్మికులు ప్రభుదాస్, శివశంకర్, శ్రీనివాసులు, నారాయణస్వామి, బాలాజీనాయక్, లక్ష్మీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

కుందుర్పి : స్వచ్ఛ హి సేవా కార్యక్రమం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపిపి కమలా నాగరాజు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో సర్పంచి మారుతీశ్వర రామ్మూర్తి ఆధ్వర్యంలో స్వచ్ఛహి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాధాస్వామి, ఎంపిడిఒ జి.లక్ష్మీనరసింహా, ఎంఇఒలు ఓబుళపతి, తిప్పేస్వామి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభన్‌బాబు, ఎపిఒ ఓబిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహబూబ్‌బాషా, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ పి.నాగేంద్ర, మాజీ వైస్ ఎంపిపి జి.రవి, నాయకులు తాహిర్‌బాషా, రాఘవేంద్రబాబు, తిప్పేస్వామి, చెన్నారాయుడు, రామమూర్తి నాయుడు, మల్లికార్జున, మర్రిస్వామి, టౌన్ కన్వీనర్ రంగనాథ, తదితరులు పాల్గొన్నారు.

యల్లనూరు : మండల కేంద్రంలో ఇఒఆర్‌డి విజయశేఖర్‌నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి గీత, ఏఎన్ఎం, మహిళా పోలీస్, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : మండల కేంద్రంలో మంగళవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి మాధవరెడ్డి, సర్పంచి సాలిబాయి, తహాశీల్దార్ షర్మిల, ఎంఇఒలు మల్లారెడ్డి, హరికృష్ణ, పంచాయతీ సెక్రటరీ వెంకటేష్, మండల నాయకులు మల్లికార్జున, పెద్దతిప్పయ్య, రాధాకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అనంతపురంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్



రుద్రంపేట పంచాయతీలో స్వచ్ఛతా హి సేవా ప్లకార్డులను ప్రదర్శిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి కథనానికి స్పందన

యల్లనూరు ఎస్ఐగా రామప్రసాద్


ఎస్ఐ రామప్రసాద్

యల్లనూరు : మండల ఎస్ఐగా రామప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈనెల 12న మండలానికి ఎస్ఐ లేకనే సమస్యాత్మక గ్రామాల్లో గొడవలు జరుగుతున్నాయని కథనం వెలువడిన విషయం తెలిసిందే. ఇందుకు స్పందించిన ఎస్పీ పి.జగదీష్ మండల ఎస్ఐగా రామప్రసాద్‌ను నియమించారు. దీంతో ఆయన మండల స్టేషన్‌కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు.

పర్యావరణాన్ని కాపాడుదాం : ఎంపిపి

బుక్కరాయసముద్రం : మొక్కలు పెంచడంతోపాటు పరిరక్షించి పర్యావరణాన్ని కాపాడుకుందామని ఎంపిపి దాసరి సునీత పిలుపునిచ్చారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా బుక్కరాయసముద్రం పంచాయతీలోని అడ్డతిప్ప హౌసింగ్ లేఔట్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలను నాటాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుల్లె నారాయణస్వామి, ఎపిఒ పోలేరయ్య, హౌసింగ్ ఎఇ రాజశేఖర్‌రెడ్డి, సాంకేతిక సహాయకులు, ఉపాధి హామీ, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

24లోపు ఇకెవైసి పూర్తి చేయాలి

శింగనమల : మండల వ్యాప్తంగా ఈనెల 24వతేదీలోపు రైతు సేవాకేంద్రాల్లో పంట నమోదుపై రైతులు ఇకెవైసి చేయించుకోవాలని ఎఒ అన్వేష్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పుట్లూరు : పుట్లూరుకు వలస వచ్చి అనారోగ్యంతో మృతిచెందిన ప్రకాష్ కుటుంబానికి ఎంపిపి భూమిరెడ్డి రాఘవరెడ్డి మంగళవారం ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా మృతుడి భార్యకు భూమిరెడ్డి అనుచరులతో రూ.5వేలు అందజేశారు.

'ప్రధాని ఆవాస్ యోజన' ఇళ్లు ప్రారంభం

పుట్లూరు : మండలంలోని మడుగుపల్లి పంచాయతీలో 2021–22లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద మంజూరైన ఇళ్లను అధికారులు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీమన్నారాయణ, ఎంపిడిఓ యోగానందరెడ్డి, తహాశీల్దార్ శేషారెడ్డి, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ లోకేష్‌కుమార్, జడ్పిటిసి పిదప సువర్ణ, సర్పంచి మద్దినేని గుర్రమ్మ, పంచాయతీ కార్యదర్శి సాయినాథరెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సాయిజెనిత్, విఆర్ఒ నాగభూషణ్, నాయకులు పిదప నాగేశ్వర్‌రెడ్డి, మద్దినేని రామమోహన్, ఎద్దు నాగేశ్వర్‌రెడ్డి, లబ్ధిదారులు పాలొన్నారు.

నిరాశ్రయునికి సాయిట్రస్టు ఆశ్రయం

అనంతపురం : నగరంలోని జూనియర్ కళావాల వద్ద ఓ వృద్ధుడు చాలారోజులుగా ఎండకు ఎండుతూ ఇబ్బంది పడుతుండగా సమాచారం అందుకున్న సాయిట్రస్టు బృందం వృద్ధుడికి మంగళవారం ఆశ్రయం కల్పించింది. వృద్ధుడి వద్దకు సాయిట్రస్టు బృందం విజయ సాయికుమార్, నారాయణ నాయక్, రాఘవేంద్ర, తదితరులు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ సమాచారం అందించి పోలీసుల సహకారంతో గొట్కురులోని బెరాక వృద్ధాశ్రమానికి తరలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుళ్లు రాము, సురేంద్ర, ఆశ్రమ నిర్వాహకులు తిమోతి, తదితరులు పాల్గొన్నారు.

యువకిరణ్‌రెడ్డికి అభినందన

అనంతపురం : ఇటీవల కోనసీమ జిల్లాలోని అమలాపురంలో నిర్వహించిన ఎపి రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో అనంతపురం నుంచి ప్రాతినిథ్యం వహించిన భీమిరెడ్డి యువకిరణ్‌రెడ్డిని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మంగళవారం అభినందించారు. యువకిరణ్‌కుమార్‌రెడ్డి లిఫ్టింగ్ పోటీల్లో రెండో స్థానంలో నిలిచి రెండు రజత పతకాలను కైవసం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న అనంత వెంకటరామిరెడ్డి, క్రీడాకారుడు యువకిరణ్‌రెడ్డిని అభినందించి రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి విద్యార్థి విభాగం నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

20, 21న క్రీడాపోటీలు

పుట్లూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఈనెల 20, 21వ తేదీల్లో మండల స్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఎంఇఒలు శ్రీదేవి, ప్రేమ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పిఇటిల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో ఖోఖో, కబడ్డీ, యోగా, చెస్, బ్యాట్‌మింటన్, వాలీబాల్, తదితర పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల పిఇటిలు, పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల ప్రత్యేక పూజలు

బొమ్మనహాల్ : మండలంలోని రుక్మిణీ పాండురంగస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం విశ్వబ్రాహ్మణ గురువు చిత్రపటాన్ని ట్రాక్టర్‌పై ఉంచి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేమకల్లు, కురవల్లి, ఉద్దేహాల్, అరేసముద్రం, దేవగిరి, చంద్రగిరి, శ్రీధర్‌ఘట్ట, సిద్ధరాంపురం ప్రజలు పాల్గొన్నారు.

20న పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా

రాయదుర్గం : పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 20వ తేదీన శుక్రవారం జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసే జాబ్‌మేళాలో ఎయిర్టెల్ జాబ్ బ్యాంకు, అమర రాజా గ్రూప్, రిలయన్స్ నిప్పన్ లైఫ్ ఇన్సూరెన్స్, వికాస్ అండ్ డిఎస్‌సి సంస్థలు ఉద్యోగాలకు అర్హులను ఎంపిక చేసుకోనున్నట్లు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, డిప్లమో, డిగ్రీ చదివిన విద్యార్థులు జాబ్‌మేళాలో పాల్గొనాలని కోరారు. మరిన్ని వివరాలకు ఫోన్ 91829 20381ను సంప్రదించాలని కోరారు.

ప్రజాశక్తి వార్తకు స్పందన

కస్తూరిబా పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి-నార్పల


మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ దివాకర్

మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను ఎంపిడిఒ దివాకర్ మంగళవారం తనిఖీ చేశారు. 'భయం భయంగా కస్తూరిబా విద్యార్థినులు' అన్న శీర్షికతో మంగళవారం ప్రజాశక్తి దినపత్రికలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందు. ఇందుకు స్పందించిన ఎంపిడిఒ పాఠశాలను సందర్శించి ఎస్ఓ నిర్మలతో కలిసి పాఠశాలలో వెనకవైపు ఎత్తు తక్కువగా ఉన్న ప్రహరీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రహరీ పెంచేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా పాఠశాల సమీపంలో ఆకతాయిలు అల్లరి చేయకుండా పాఠశాల వాటర్ ట్యాంకుపై లైట్లు వేసేందుకు పరిశీలిస్తామన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ నాగభూషణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

20న జాబ్‌మేళా

ఉరవకొండ : పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 20న ఎపిఎస్‌ఎస్ డిసి ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అష్రఫ్‌అలీ, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆనంద్ రాజ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అపోలో ఫార్మసీ, వికాస్, డీఎస్సీ లాంటి ప్రముఖ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించన్నునట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సెల్..70138 00115 నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

అంగవైకల్యం ఉన్నవారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు

అనంతపురం : జిల్లా వైద్య, ఆరోగ్యశాఖలోని కుష్టువ్యాధి విభాగం ద్వారా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కుష్టువ్యాధి వల్ల అంగవైకల్యం కలిగిన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు (సర్జరీ) నిర్వహించేందుకు మంగళవారం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. స్క్రీనింగ్ క్యాంపునకు 19 మందిరాగా ఐదుగురికి శస్త్రచికిత్స చేయడానికి ఎంపికైనట్లు జిల్లా కుష్టు, ఎయిడ్స్, క్షయ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాధర్‌రెడ్డి, డాక్టర్ శివారెడ్డి, పలమనేరు ఏమాస్ ఆసుపత్రి ఫీషియోథెరపిస్టు జాన్ పీటర్, కుష్టు విభాగం సిబ్బంది నాగన్న, పారామెడికల్ ఆఫీసర్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

సీతాఫలసాయానికి వేలంపాట

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని మెచ్చిరి గ్రామ పంచాయతీలో ఉన్న అనుపకొండలోని సీతాఫలం చెట్లలోని ఫలసాయం కోసం మంగళవారం వేలంపాట నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి హేమంత్ రాజు తెలిపారు. గ్రామంలోని రచ్చకట్ట వద్ద నిర్వహించిన బహిరంగ వేలంపాటలో బోయ పరమేశ్వరప్ప రూ.1.90లక్షలకు వేలం హక్కులు దక్కించుకున్నాడు.

గేట్స్‌లో నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న అతిథులు

గుత్తి : గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో సాంకేతిక నైపుణ్యాభివృద్ధిపై మంగళవారం విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ ఇన్ఫోసిస్, ఐసిటి అకాడమీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఎంప్లాయబులిటీ అనే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రారంభించారు. ఇందులో ఇంజినీరింగ్ చదువుతున్న 48 వేల విద్యార్థులకు వివిధ రంగాల్లో సాంకేతిక నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిటి రాష్ట్ర అధ్యక్షుడు దినకర్‌రెడ్డి, ఐసిటి జిల్లా అధికారి ప్రవీణ్, ప్రాజెక్ట్ మేనేజర్ ప్రశాంత్, శిక్షకుడు రుద్ర లక్ష్మీనాయుడు, ప్లేస్‌మెంట్ అధికారి తన్వీర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు నమ్రత, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికడదాం

ఉరవకొండ : బాల్య వివాహాలను అరికట్టి బాలికల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దామని రెడ్స్‌రేట్స్ ఎన్‌జిఒ సంస్థ అధ్యక్షురాలు బానూజా పిలుపునిచ్చారు. మంగళవారం ఉరవకొండలోని కెజిబివి, ప్రభుత్వ సెంట్రల్ హైస్కూల్, కరిబసవేశ్వర పాఠశాలల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బానూజ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే బాగా చదువుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనార్థాలపై బాల, బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ధనలక్ష్మి, రెడ్స్ రేట్స్ సంస్థ సభ్యులు జయమ్మ, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ అధికారుల తనిఖీలు


ఆయిల్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

అనంతపురం : విజిలెన్స్, ఎన్‌ఫోర్సుమెంట్ ఆఫీసర్ ఎం.మునిరామయ్య ఆదేశాల మేరకు లీగల్ మెట్రోలజి అధికారి, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ అధికారులు ఆయిల్ దుకాణాలపై మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని గాయత్రి, అనంతపురం గుత్తిరోడ్డులోని జెమిని ఎడిబల్, ఫ్యాట్స్, సుభాష్‌రోడ్డులోని వెంకటరమణ ఆయిల్ ఎంటర్‌ప్రెజెస్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు పాటించి దుకాణాల యజమానులకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో అధికారులు జె.వాసుప్రకాష్, డి.విజయలక్ష్మి, బి.సురేష్‌కుమార్, ఎస్.యోగేష్‌బాబు, ఎల్.రవీంద్రనాథ్, ఫణీంద్రనాథ్‌రెడ్డి, శివప్రసాద్, ఎస్.మొహమ్మద్ గౌస్, తస్లీమా, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన శాఖ మంత్రిపై అసత్య ప్రచారం తగదు

శింగనమల : రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి సంధ్యారాణిపై వైసిపి సోషియల్ మీడియాలో అసత్య ప్రచారం చేయడం తగదని టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. సంధ్యారాణి తనయుడు పుట్టినరోజు వేడుకలను విజయవాడలోని గురునానక్ కాలనీలో ఉన్న సొంత నివాసంలో నిర్వహిస్తే తిరుమల తిరుపతి దేవస్థానంపై జరిగిందని అసత్యాలు ప్రచారం చేయడం బాధాకరమన్నారు. వాస్తవాలు తెలుసుకుని ఆరోపణలు చేయాలని, లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

అన్నక్యాంటీన్ల ప్రారంభం వాయిదా

అనంతపురం రూరల్ : నగరంలో బుధవారం ప్రారంభం కావాల్సిన అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి కార్యాలయం నుంచి మంగళవారం ఒక ప్రకటన వెలువడింది. కూటమి ఎమ్మెల్యేల వందరోజుల పనితీరుపై సిఎం చంద్రబాబు బుధవారం విజయవాడలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. దీంతో అన్న క్యాంటీన్ల ప్రారంభాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు.

ఇంగ్లీష్ మీడియం, సిబిఎస్ఇ రద్దు బాధాకరం

అనంతపురం : రాష్టంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంతోపాటు సిబిఎస్ఇని యథావిధిగా కొనసాగించాలని రాజ్యాంగ పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు పోతుల నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యాపరమైన నిర్ణయాల్లో పేద, మధ్య తరగతి ప్రజలు, గిరిజన, దళిత, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తుపై పడకూడదన్నారు. వారికి ఉపయోగపడే ఇంగ్లీష్ మీడియం, సీబీఎస్ సిలబస్, బడులను ఆధునికరించే పనులను యథాతథంగా కొనసాగించాలని కోరారు.

అధైర్యపడకండి అండగా ఉంటా

కుందుర్పి : 'అధైర్య పడకండి.. అండగా ఉంటా' అంటూ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎంపీ తలారి రంగయ్య భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన టిడిపి–వైసిపి నాయకుల ఘర్షణలో గాయపడి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైసిపి కార్యకర్తలను మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేయాలగానీ, వైసిపి కార్యకర్తలపై దాడులకు పాల్పడటం తగదన్నారు. మూడు రోజుల క్రితం తూముకుంట గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త జగదీష్‌పై టిడిపి నాయకుడు దౌర్జన్యంగా గొడ్డలితో దాడి చేయడం నీచమైన చర్యని అన్నారు. ఇప్పటికైనా మీ పద్ధతుల మానుకుని రాష్ట్ర అభివృద్ధి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తి మృతి

పామిడి : మండలంలోని ఎద్దులపల్లి గ్రామంలో ఆర్ఎంపి వైద్యం వికటించి మంగళవారం ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. ఎద్దులపల్లికి చెందిన ఆదినారాయణ (50) బిపితో బాధపడుతుండేవాడు. ఇందులో భాగంగానే బిపితో బాధపడుతూ స్థానిక ఆర్ఎంపీ వైద్యుడిని సంప్రదించాడు. దీంతో ఆర్ఎంపి వైద్యుడు ఆదినారాయణకు ఇంజక్షన్ వేసినట్లు తెలిసింది. తర్వాత కొన్ని గంటలకే ఆదినారాయణ తీవ్ర అస్వస్థతకు గురైనట్లు సమాచారం. కుటుంబ సభ్యులు హుటాహుటిన పామిడికి తరలించారు. అప్పటికే ఆదినారాయణ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతునికి భార్య చౌడమ్మ, ముగ్గురు కుమారులు ఉన్నారు.

అంతర్జాతీయ సూక్ష్మజీవుల దినోత్సవం

రాయదుర్గం రూరల్ : స్థానిక కెటిఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సూక్ష్మజీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ సూక్ష్మజీవుల దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ రఘురామమూర్తి వ్యవసాయ, పర్యావరణ, ఆరోగ్యం, పరిశ్రమ రంగాల్లో సూక్ష్మజీవుల ప్రాముఖ్యతను వివరంచారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు లక్ష్మీనారాయణ, ఫరీసా, బాలానరసింహులు, బాబు, విజయ్‌కుమార్, గురుమూర్తి, వినోద్, చంద్రశేఖర్, మల్లికార్జున్, ఎన్ఎస్ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు నారాయణ, కోదండరాములు, నాగప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

పామిడి : మండల కేంద్రంతోపాటు నీలూరు గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంటలను వ్యవసాయ శాస్త్రవేత్తలు మంగళవారం పరిశీలించారు. ఇందులో భాగంగా పత్తిలో ప్రస్తుతం ఉన్న బెట్ట పరిస్థితులు అధిగమించడానికి రైతులందరూ లీటర్ నీటికి పొటాషియం నైట్రేట్ 5 గ్రాములు, ఒక గ్రాముల బోరాన్ కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. వీటితోపాటు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ రమేష్‌నాయక్, డాక్టర్ కిషోర్‌రెడ్డి, డిడిఎ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ (ఆత్మ) మద్దిలేటి, డిస్టిక్ రీసోర్స్‌సెంటర్ అధికారిణి శైలజ, జిల్లా రైతు శిక్షణ కేంద్రం అధికారి శ్రీనివాసులు, పామిడి మండల వ్యవసాయ అధికారి లీనా, విస్తరణ అధికారి ప్రసాద్, ఆర్ఎస్ కె రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

వందశాతం పంటనమోదు పూర్తి

బ్రహ్మసముద్రం : మండలంలో రైతులు సాగు చేసిన పంటలకు వందశాతం ఈక్రాప్ బుకింగ్ పూర్తి చేసినట్లు మండల వ్యవసాయ అధికారిణి సరిత తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని బ్రహ్మసముద్రం, భైరసముద్రం, పిల్లలపల్లి, తదితర రైతు భరోసా కేంద్రాల్లో చేపట్టిన ఇకెవైసిని పరిశీలించారు. అనంతరం ఆర్‌బికె ఉద్యోగులు, రైతులతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈపంట నమోదు చేయించుకున్న ప్రతిరైతూ ఇకెవైసిని కూడా తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన రైతులు సెప్టెంబర్ 23వ తేదీలోపు ఈకెవైసి చేయించుకోవాలన్నారు.

27న మహాజన సభ

బ్రహ్మసముద్రం : ఈనెల 27న నిర్వహించే మహాజన సభను పిఎసిఎస్ సంఘం సభ్యులు విజయవంతం చేయాలని పిఎసిఎస్ స్పెషల్ ఆఫీసర్ మారుతి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక భైరవాణితిప్ప ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ భైరవాణితిప్ప పిఎసిఎస్ సంఘంలో ప్రతి ఒక్క సభ్యుడూ మహాజనసభలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భైరవాణితిప్ప పిఎసిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు : కలెక్టర్

అనంతపురం : నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని చిన్నారులందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ఆదివారం నగరంలోని రాజేంద్ర మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాడుతూ 1 నుంచి 19ఏళ్లలోపు పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు కూడా ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అందరికీ మాత్రలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఇబి.దేవి, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారిణి వరలక్ష్మి, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, ఆర్‌బిఎస్ కె.జిల్లా కో ఆర్డినేటర్ నారాయణస్వామి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తి, ఎంఆర్ఒ హరికుమార్, ఎంఇఒ వెంకటస్వామి, ఆరోగ్యబోధనా అధికారి గంగాధర్, ప్రధానోపాధ్యాయుడు రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.


నార్పల : మండల పరిధిలోని సిద్ధారాచర్ల అంగన్వాడీ, పాఠశాలల్లో చిన్నారులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి సాకే కుళ్లాయప్ప, ఏఎన్ఎం ఫరీదాబాను, ఎంఎల్‌హెచ్‌పి అమృతాంజలి, వార్డు మెంబర్ ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు : మండల కేంద్రంలోని రామకోటి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంపిడిఒ రామకృష్ణ ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షర్మస్‌వలి, లక్ష్మీకుమారి, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉరవకొండ : నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని ముష్టూర్, వజ్రకరూరు మండల పరిధిలోని చాబాల ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మల్లెల జగదీష్, ఉపాధ్యాయులు రాజేష్, శకుంతల, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఆరోగ్య కార్యకర్త ఇందిరా, ఆశా కార్యకర్తలు ధనలక్ష్మి, లింగమ్మ, ప్రిన్సిపాల్ ప్రసత్యకుమారి, సిహెచ్ఒ నాగరంగయ్య హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ, సూపర్‌వైజర్ శేఖర్, హిమబిందు, హెల్త్ అసిస్టెంట్ రఘు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పోలీసుల అదుపులో అంతర్‌రాష్ట్ర దొంగ


వివరాలు వెల్లడిస్తున్న సిఐ ప్రవీణ్‌కుమార్

బెలుగుప్ప : మండల పరిధిలోని గుండ్లపల్లి క్రాస్ సమీపంలో పలు దొంగతనాల కేసుల్లో నిందితుడిగా ఉన్న అంతర్‌రాష్ట్ర దొంగను మంగళవారం అదుపులోకి తీసుకున్నట్లు ఉరవకొండ రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... కర్నాటక రాష్ట్రం హావేరి జిల్లా రాణిబెన్నూరుకు చెందిన వసంతప్ప కుమారుడు పరశరాము పలు దొంగతనాలు కేసుల్లో నిందితుడుగా ఉన్నాడు. ఇందులో భాగంగానే మూడు నెలలుగా కర్నూలు జిల్లా ఆలూరు, జిల్లాలోని కళ్యాణదుర్గం, ఉరవకొండ, బెలుగుప్ప మండలాల్లో రాత్రిళ్లు తాళాలు వేసిన ఇళ్లల్లోకి చొరబడి బీరువాలు పగలగొట్టి బంగారు, నగదును దోచుకెళ్లేవాడు. ఈనేపథ్యంలో మంగళవారం గుండ్లపల్లి క్రాస్‌లో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానంగా సంచరిస్తున్న పరశురాముని గమనించి అదుపులోకి తీసుకుని ఫింగర్ ప్రింట్ తీసుకోగా పలు దొంగతనాలు కేసుల్లో నిందితుడిగా గుర్తించామన్నారు. నిందితుడి నుంచి 40 గ్రాములు బంగారం, రూ.27వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. నిందితుడిని పట్టుకోవడంతో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ శివ, కానిస్టేబుళ్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కుమార్‌స్వామి సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట జూదరులు అరెస్టు

అనంతపురం క్రైం : నగరంలోని హౌసింగ్ బోర్డు సమీపంలో ఉన్న కంపచెట్లలో పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసినట్లు సిఐ ఎం.శ్రీకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... కంపచెట్లలో జూదం ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి దాడి చేసి 11 మంది జూదరులను అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి రూ.2,58,330 నగదు, 2 కార్లు, 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.